International Journal of Academic Research
ISSN: 2348-7666; Vol.3, Issue-8(2), August, 2016
Impact Factor: 3.656; Email: drtvramana@yahoo.co.in

# కనుమరుగు కానున్న దుర్గం - కేతవరం



**కట్టెబోయిన వెంకటేశ్వర్లు, ఎం.ఏ.,(యం.ఏ).,(ఎమ్.ఎడ్)**
ఎమ్. ఎడ్. విద్యార్థి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, క్యాంపస్.

మాది '**బిల పర్వతము**'నకు సుమారుగా 18 కిలోమీటర్ల దూరంలో గల మారుమూల ప్రాంతం. అనగా గుంటూరు జిల్లాలోని మాచవరం మండలంలో గల కృష్ణానదికి కాస్తంత దూరంలో ఉన్న మోర్జంపాడు అను ఒక చిన్న గ్రామం.

ఇంతకీ బిలపర్వతం అంటే ఏమిటి ?అసలు ఆ ప్రాంతం ఎక్కడ ఉంది?అలాంటి ప్రాంతాలను గురించి తెలుసుకోవడానికి దోహదపడిన అంశాలు మరియు వాటికి మార్గం చూపిన మహనీయుల వలన ప్రయోజనాలు తెలుసుకుందాం.

నేను 2013-14 విద్యా సంవత్సరంలో గుంటూరులో ఉన్న రాయపాటి వెంకటరంగా రావు విద్యా కళాశాలలో బి.ఎడ్. చదువుతున్న రోజులలో ( ప్రస్తుతం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో యం.ఎడ్. చదువుతూ ఉన్నాను).

మా కళాశాల ఉపాధ్యాయ బృందం నిరంతరం బోధకులవలె కాకుండా నిరంతరం విద్యార్థులవలె బోధనా కార్యక్రమాలను జరిపేవారు.ఎందుకో నాకు అక్కడ బోధనా బృందాన్ని కొన్ని రోజులుగా పరిశీలించిన తరువాత నా మనసులో వారిపట్ల మంచిఅభిప్రాయం ఏర్పడింది.సమాజంలో ప్రస్తుత ఉపాధ్యాయులను గమనిస్తున్న ప్రతి దినంఏదో ఒక ఆందోళనకరమైన నిజాలను వినవలసి వస్తుంది. ప్రస్తుతం మన ఉపాధ్యాయులు **"ఆచార్య దేవోభవ"** అనే విలువైనమాటకుకళంకం తెస్తున్నారు.

విద్యార్థులు ఏ స్థాయిలో (ప్రధాని మరియు రాష్ట్రపతి) ఉన్నా గురువు కనిపించగానే చేతులెత్తి నమస్కరించేసంస్కృతిని రూపుమాపుతున్నారు. తల్లిదండ్రులు అమ్మాయిలను చదివించడం అవసరంలేదేమో అనే ఆందోళనకి ఉపాధ్యాయులు చేస్తున్న అకృత్యాలు దారి తీస్తున్నాయి. తండ్రి స్థానంలో ఉండవలసిన ఉపాధ్యాయులు కొందరు కామాంధులుగా మారి ఉపాధ్యాయవృత్తికే కళంకం సృష్టిస్తున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులు గురించిగాని, వారి భవిష్యత్తుగురించిగాని ఆలోచించటమే లేదు. ఉపాధ్యాయ వృత్తిలో ఎంపిక అనేది ఒక సామ్రాజ్యానికి రాజులా భావించి పాలనఅం

International Journal of Academic Research
ISSN: 2348-7666; Vol.3, Issue-8(2), August, 2016
Impact Factor: 3.656; Email: drtvramana@yahoo.co.in

తా వారిదే అనుకుంటున్నారు. ఈ సమాజ అభివృద్ధిని అణగద్రొక్కుతున్నారు. అసలు ఉపాధ్యాయుడు విద్యార్థులకు ఒక మిత్రుడు అని ఎందుకు అనుకోలేకపోతున్నారోఏమో అర్థం కాని నిజంఇది. సమాజంలో ఎవరికి నైపుణ్యం ఉన్నవృత్తిని వారు ఎంచుకోవడం దానికి తగినవేతనాలనుపొందుతున్నారు అనే వాస్తవాన్ని ఎప్పటికి గ్రహిస్తారో అలా గ్రహించిన రోజు మాత్రమే నేను ఈసమాజానికి ఒక శ్రామికుడిననే భావం వారికి కలుగుతుంది. అప్పుడు మాత్రమే భారతదేశాన్నిఅభివృది చెందుతున్న దేశాలజాబితాల నుంచి అభివృద్ధి చెందిన దేశాల జాబితాలో నమోదుచేయగలం.

ఈ విషయాలు అన్ని నా మనసులో ఏర్పడిన ఒకప్పటి అవేదనలు కాని మాకళాశాల బోధనా బృందాన్ని అధ్యయనం చేసిన తరువాత కొంతవరకు నా మనసు ఆనందంతో పరుగులు తీసింది. వారిలో కొందరు నిరంతరం విద్యార్థుల గురించి విద్యార్థుల అభివృద్ధి గురించి ఈ సమాజానికి మంచిపౌరులను అందించాలనే ఆతృతతో వారికి అపూర్వజ్ఞానాన్ని అందించే వారిని ప్రత్యక్షంగా చూశాను.నేను కొంతవరకు గొప్ప గొప్పఉపాధ్యాయుల యొక్క జీవిత చరిత్రలుచదివాను. వారు కూడా ఇలాంటి వాళ్ళేనేమో కాబోలు అనే ఒక దృఢమైన నమ్మకం ఏర్పడింది.మా ఆరాధ్య దైవాలైన ఇద్దరు గురువర్యులలో ఒకరు **మోదుగుల రవికృష్ణ** గురువు గారు, మరొకరు **డాక్టర్ కె. వెంకటేశ్వర్లు** గురువుగారు.

వారు ఇరువురు బోధనా విధానంలో చూపే నైపుణ్యం నన్నెంతగానో ఆకర్షించాయి. మా రవికృష్ణ మాష్టారు బోధన విషయాలేకాక మాకు ఇంకా మరుగునపడుతున్న మన గత చరిత్ర వైభవం వాటి యొక్క విశిష్టత, ప్రయోజనాలను గురించి తరగతిగదిలో వర్ణిస్తూ ఉంటే నాకు నిజంగా మా తరగతి గది ఇప్పుడు ఆ కాలంలోనే ఉందేమో అనే ఆనందాన్ని పొందేవాణ్ణి. మా మాష్టారు అనేక చారిత్రక ప్రదేశాలను సందర్శించి వాటి యొక్కవిశిష్టతలను పరిశీలించి వాటిపై అనేక పరిశోధనలను చేసి వాటికి సంబంధించిన అనేక విషయాలను సేకరించి వాటిని సంకలనాల రూపంలో కొంతవరకు ఆసక్తి గల పాఠకులకు అందుబాటులోకి తీసుకొస్తున్నారు.

అలా అప్పటి నుండి నాకు చారిత్రక ప్రదేశాలపై ఆశక్తి తీవ్రరూపం దాల్చి నేనుకూడ ప్రత్యేక్ష అనుభవాలను కొంతవరకైనా పొందాలనే దృఢసంకల్పం కలిగింది.

అందులో భాగంగా మన పూర్వీకుల గత వైభవాలకు నిలయమైన అనేక ప్రాంతాలన సందర్శించడం ప్రారంభించగా వాటిలో కొన్నింటిని మా గురువులతోనే సందర్శించడం మహాభాగ్యంగా భావించాను. ఇంకా సందర్శించలేని ప్రదేశాల యొక్క విశిష్టతను గ్రంధాల ద్వారా తెలుసుకోగలిగాను. ఆ గ్రంధాలలో ఒకటైన మన ఆంధ్రప్రదేశ్‌పురావస్తు ప్రదర్శనశాలల శాఖవారు ముద్రించిన రెడ్డి సంచిక ....... ఈ సంచికలో కొండవీటి దుర్గం పాలకులైన రెడ్డి రాజులలో ఒకరైన **'ప్రోలయవేమరెడ్డి'**, లేదా **'అన్నమవేమరెడ్డి'** వేయించిన గుంటూరుజిల్లాలోని నకరికల్లు గ్రామములో నరసింహస్వామి ఆలయము ఉన్న పద్య శాసనము లో నాటి బిలపర్వతమే నేటి బెల్లంకొండ అని తెలుస్తుంది. ఈ శాసనం **క్రీస్తుశకం 1252** వ సంవత్సరంలోనిదిగా తెలుస్తుంది.

**International Journal of Academic Research**
**ISSN: 2348-7666; Vol.3, Issue-8(2), August, 2016**
**Impact Factor: 3.656; Email: drtvramana@yahoo.co.in**

నాటి బిలపర్వతమే నేటి బెల్లంకొండ అనే విషయం తెలియగానే ఆశ్చర్యం వేసింది. అనేకసార్లు ఆ ప్రాంతానికి వెళ్ళి ఉన్నాను. అదే బిలపర్వతం అన్ని తెలియకపోవడంతో ఒక్కసారిగా ఆశ్చర్యపోయాను. ఆ గడియనుండి నా మనసులో ఆత్రుత ప్రారంభంఅయినది.ఏ సమయంలోనైనా ఆ ప్రాంతాన్ని సందర్శించాలి అన్న భావం ఏర్పడింది. వెంటనే కళాశాలకు సెలవు పెట్టి మరీ మా స్నేహితులతో ఆ ప్రాంతానికి వెళ్ళాను.అక్కడఉన్న ఆనవాళ్ళను చూసి పూర్వ ప్రజల జీవనవిధానాలను కొంతవరకు అర్థం చేసుకోగలిగాను.

ఆ తర్వాత మరొక ప్రాంతాన్ని సందర్శించాను. ఆ ప్రాంతానికి మా కళాశాల విద్యార్థులు మరియు బోధనా బృందంవారిచే వెళ్లాము. ఆ ప్రాంతం చూడటానికి చిన్న కుగ్రామంగా ఉన్నది. కనీస సౌకర్యాలు కూడా లేని ప్రాంతం. ప్రస్తుత విద్యార్థులకు అలాంటి ప్రాంతాలను చూడాలనే ఆసక్తి లేదు.వారి యొక్క మనోఅభిప్రాయం ఏమున్నది ఇక్కడ ఎప్పుడో నిర్మించిన రాతి కట్టడాలు ఏదో రాళ్ళపై చెక్కిన బొమ్మలు, అక్షరాలుఅన్నట్లుగా వ్యక్తపరిచారు. ఆ క్షణంలో నా మనసు కొంతగాయపడినట్లు అయినది. ఇంతకీఆ ప్రాంతం పేరు **కేతవరం.**

**కేతవరం** అనే గ్రామం పేరు ప్రఖ్యాతులు పొందిన గ్రామం అని వారికి తెలియకపోవడమే కారణం కేతవరం అనే గ్రామం పూర్వం ఆంధ్రదేశానికి తలమానికంగా విరాజిల్లిన ప్రాంతం. పూర్వం మన ఆంధ్రప్రాంతానికి రాజధానిగా నెలకొల్పబడి ఉన్న ధాన్యకటకం, లేదా ధరణికోట (ప్రస్తుత అమరావతి) ప్రాంతాన్ని పరిపాలించిన రాజులలో కేతరాజులు అనువారు ముగ్గురు ఉన్నారట. వారిలో ఒకరి పేరు మీదగా ఆ గ్రామాన్ని నిర్మించి ఆ ప్రాంత ప్రజలకు దానంగా ఇవ్వడం జరిగింది. **కోటకేతరాజు రాజ్యం** అంతరించిన తర్వాత ఆ గ్రామం శిథిలమైనట్లు తెలుస్తుంది.

ప్రస్తుతం ఈ కేతవరం, మరియు బిలపర్వతము అను ఈ రెండు చరిత్రక ప్రాంతములు బెల్లంకొండ మండలం గుంటూరు జిల్లాలో గలవు. గుంటూరు నుండి పిడుగురాళ్ళ వెళ్లే మార్గంలో బెల్లంకొండ గ్రామము వెళ్లే మార్గం చీలుతుంది.అక్కడే బిలపర్వత దుర్గం ఉటుంది. అక్కడ నుండి బోదనం అనే గ్రామానికి వెళ్లే దారిలో ఇంకా బోదనం నుండి 2 కిలోమీటర్లు దూరంలో ఈ కేతవరం దుర్గం ఉన్నది.

కేతవరం ప్రదేశ ప్రకృతి సౌందర్యాలను ఎంత చెప్పినా తక్కువగానే భావించాలి. ఆ సౌందర్యాలను ప్రత్యక్షంగా కళ్ళతో చూస్తేనే తప్ప ఎంత వర్ణించినా ప్రయోజనం వ్యర్థం గానే అనిపిస్తుంది. నిత్యం ఆ గ్రామంలోని ప్రజలను పలకరిస్తూ పరవళ్లు తొక్కుతూ ప్రయాణించే కృష్ణమ్మ వారి అవసరాలను తీర్చుతూ అనేక విధాలుగా సహాయపడుతూఉంటుంది.

నిజంగా ప్రకృతి ఎంత శక్తివంతమైనదో! మానవులు సైతం నిర్మించలేనంత సౌందర్యవంతమైన కోటగోడలులాంటి ఆకృతిలో కృష్ణానది పక్కనే ఆ కృష్ణరాతి అంచులను చూస్తుంటే మనసు ఎంతో ఆనందంగా పొంగిపోతూ ఉంది. ఆ నల్లరాతిని స్థానంగా చేసుకొని పాలకులు అక్కడ చెక్కించిన ఆ అద్భుతం విగ్రహాలను చూస్తుంటే మానవులు ఎంతటి నైపుణ్యవంతులో! అనే విష

International Journal of Academic Research
ISSN: 2348-7666; Vol.3, Issue-8(2), August, 2016
Impact Factor: 3.656; Email: drtvramana@yahoo.co.in


యాన్ని ఆలోచించక తప్పదు. వారు చెక్కినవిగ్రహాలలో వ్యాఘ్రనరసింహా స్వామి వారి రూపం.అక్కడికి వెళ్ళి ఆ ప్రాంతాన్ని సందర్శించిన వారికి ప్రత్యేక ఆకర్షణీయంగా ఉంటుంది.



వాఘ్రనరసింహాస్వామి వారి విగ్రహం.

అక్కడ ప్రదేశం రెండు కొండల మధ్య సారంగంలాగా ఏర్పడి చూపరులను ఆకర్షిస్తూ ఉంది.వ్యాఘ్ర నరసింహా స్వామివారిని చెక్కిన అంచునకు ఎదు రుగా ఉన్నమరోప్రక్క విజయనగర సామ్రాజ్య రాజులు వేయించిన అద్భుత శాసనం ఒకటి దర్శనం ఇస్తుంది. ఆ శాసనాలు.............






International Journal of Academic Research
ISSN: 2348-7666; Vol.3, Issue-8(2), August, 2016
Impact Factor: 3.656; Email: drtvramana@yahoo.co.in



ఆ ప్రాంతంలో జరిగిన ఆర్థిక వ్యాపార రంగాలను గురించి ఆ రాజ్య పాలకులపరిపాల నా విధానాలను గురించి వివరిస్తుంది. ఆ ప్రాంతం నుంచి ఇంకొంత పైకి వెళ్ళగానే కోట తూర్పు ద్వారం ముందు ఉన్న విశాలమైన మైదానంలో 6 దేవాలయాలు ఉన్నాయి. అక్కడ ఉన్న ప్రధాన దేవాలయం **లక్షీనరసింహస్వామి** దేవాలయం.



కోటలో లక్ష్మీనరసింహస్వామి ప్రధాన దేవాలయం

ఇంకా మిగిలిన ఆనాటి శిల్పసౌందర్యం రాతి కట్టడాలతో నిర్మించిన దేవాలయాలు దర్శనమిస్తాయి. ఆ కట్టడాలు కోట గోటల వలన మన కోట కత్తుల కాలంనాటి కోట గానీ, ఫిరంగుల నాటి కోటగా దుఅని తెలుస్తుంది. ఆ కట్టడాలపై చెక్కిన శిల్పాలలో దాగివున్న సారాంశం ఆనాటి జీవన విధానా లకు అద్దం పడుతున్నాయి. వారు ఆ దేవాలయాల గోడలపై పూర్తిగా చెక్కీ, చెక్కనట్లుగా కనిపి స్తున్న కొన్ని బొమ్మలే సాక్షాలు. అందులో గుర్రం బొమ్మలు, ఓడ బొమ్మలు నిదర్శనాలు.ఆ గుర్రం బొమ్మలు, ఆ నౌక బోమ్మలు కూడా మనదేశపునౌకలు కావు. అవి చైనాదేశపు నౌకలు.ఆ నౌకలు ఆకాలంలో జరిగిన అంతర్జాతీయ వ్యాపార కార్యక్రమాలకు నిలువెత్తు సాక్ష్యాలుగా ఉన్నాయి.




చైనాదేశపు నౌక బొమ్మ

అక్కడికి దగ్గరలో ఉన్న ధాన్యకటకం ఇంకొంత దూరంలో ఉన్న కొండవీటి రాజదుర్గం ప్రాంతంలో తయారైన వస్తువులు అన్నింటిని ఈ కేతవరం ప్రాంతానికి చేరవేయుట ద్వారా అం తర్జాతీయ వ్యాపారంజరిగేది. పలుదేశాల నుండి సముద్రం వైపునుంచి, ప్రాగటూరు నుంచి వచే పడవలతో, నౌకలతో ప్రముఖ వాణిజ్య కేంద్రంగా విరాజిల్లుతున్న కేతవరం రేవు కిటకిటలాడు తూ ఉండేది. అక్కడ కొనుగోళ్ళు, అమ్మకాలు జరిపి, అక్కడ నుండి కృష్ణానదిపై ప్రయాణం చేస్తూ నాగార్జునసాగర్ వద్దకు చేరుకొని ఇక్ష్వాకుల రాజధాని విజయపురి, నాగార్జునకొండ అటు పిమ్మట కృష్ణాపై శ్రీశైలం వరకు వెళ్ళి మరలా అక్కడ నుండి మరొక మార్గంద్వారా విజయనగర రాజధాని హంపీ చేరుకునే వారు.

ప్రధాన వాణిజ్యకేంద్రం కావడం వలన కళింగ దండయాత్ర నాల్గు ఘట్టాలలో భాగం గా 1516 సం॥ లో శ్రీ కృష్ణదేవరాయలు ఈ దుర్గాన్ని జేయించాడని రాయలవారి స్వీయ రచన **"అముక్తమాల్యద"** ద్వారా తెలుస్తుంది.

అద్భుత నాగరికత విషయాలను ఈ తరం వారికి ఇంకా భవిషత్ తరాలవారికి తెలియజేయు విధంగా అనవాళ్ళుగా మిగిలున్నాయి. ఆ విలువైన గ్రామాన్ని అలాంటి ఆనవాళ్ళ ను మరి మన పాలకులు ఎంతవరకు సంరక్షిస్తారో అనే సంఘర్షణకు దారితీసింది. అలాంటి విలు వైన ప్రాచీన చారిత్రక గుర్తులను ప్రభుత్వంవారే కాకుండా ఇటుసమాజంలోని ప్రజలు కూడ బాధ్య తతో పరిరక్షణకు సహకరించాలి.

కాని ఆ విలువ అయిన ప్రాంతం మరికొన్ని రోజులలో పులిచింతల ప్రాజెక్టు పుణ్యమా అని కృష్ణమ్మ ఒడిలో విశ్రాంతి తీసుకోనున్నది. ఇలా జరిగితే! మనం ప్రస్తుతం సౌరాష్ట్రాన్ని ఆనుకొ ని ఉన్న అరేబియా తీరంలో రాణ్ ఆఫ్ కచ్ ప్రాంతంలో గల ఒకఅమూల్య చారిత్రక ప్రదేశం అయి న **ద్వారకా నగరం** సముద్రుని కెరటాల గర్భంలో నిలిచి ఉన్నట్లుగా మన వాణిజ్య కేంద్రం కూడా అలా అవుతుందేమో! అనే భయానికి దారితీస్తుంది.

ప్రస్తుతం ప్రజలు అక్కడికివెళ్ళి ఇక్కడ ఒకానొకప్పుడు ఒక మహానగరం ఉండేదట అ ని అనుకుంటున్నట్లుగా మన ప్రాంతానికూడా భవిష్యత్ తరాలవారు అలాగే చెప్పుకోవల్సి వస్తుందే మో! అప్పుడంటే తెలియని రోజులు కావటంవలన ఆ నగరం సాగరమున అదృశ్యం అయింది. ప్రస్తుతం నాగరికత అభివృద్ధి చెంది సాంకేతిక పరిజ్ఞానం వృద్ధిచెందటంవలన ఈ ఆనవాళ్లను సురక్షితంగా పరిరక్షించవచ్చు. ప్రభుత్వం వాటిపై శ్రద్ధవహించి, ఆ విలువైన సంపదను అద్భుతం అయిన పర్యాటక ప్రాంతంగా ఏర్పాటచేయగలిగితే భవిష్యత్ తరాలవారికి చారిత్రక వారసత్వాన్ని అందించినట్లుగా ఉంటుంది.

భారత ఆర్థిక రంగంలో పర్యాటక రంగం కొంతవరకు ప్రభుత్వానికి ఆదాయాన్ని తన వంతు అందిస్తుంది. అలాంటి విషయాలు మన పాలకులకు తెలియని నిజాలు కాదు.

International Journal of Academic Research
ISSN: 2348-7666; Vol.3, Issue-8(2), August, 2016
Impact Factor: 3.656; Email: drtvramana@yahoo.co.in

ఇంక ప్రస్తుత సమాజానికి ఉపాధ్యాయులు వెన్నెముకలాంటివారు. అలాంటి ఉపాధ్యాయులు (ముఖ్యంగా సాంఘీకశాస్త్ర ఉపాధ్యాయులు) చారిత్రక ప్రాంతాలను సందర్శించి, ప్రత్యక్ష అనుభవాన్ని పొంది అలాంటి విషయాలను తరగతి గదిలో విద్యార్థులకు పాఠ్యాంశాలతో అనుగుణంగా జతపరచి బోధించటం వలన కొందరైనా ఆసారాంశాన్ని గ్రహించి బాధ్యతగా వ్యవహరించగలరేమోనని సత్యంగా భావిస్తున్నారు. కానీ మన ఉపాధ్యాయులలో ఎంతమందికి ఇలాంటి ఆసక్తిఉందో అనే విషయంపై ఒక సర్వేను సేకరించినట్లయితే సుమారు 20 శాతం లేదా 30 శాతం కంటే తక్కువగానే ఉంది అని అనిపిస్తుంది.

అంతెందుకు మన ముర్తుజానగర్(ప్రస్తుత గుంటూరు)లో గల బౌద్ధ పురావస్తు మ్యూజియంను ఎందరు సందర్శించి ఉంటారు. ప్రతీనిత్యం ఆ ప్రాంతానికి మారుమూలల గ్రామీణ ప్రాంత ఉపాధ్యాయులు, ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ఇంకా అనేక మంది విద్యావంతులు, ప్రతీనిత్యం అనేక ఆర్థిక కార్యక్రమాలపై వస్తూనే ఉంటారు. కానీ అక్కడ ఏముంది? దాని యొక్క విశిష్టత ఏమిటి? దానిని సందర్శించట ద్వారా మన తర్వాత వారికి మనం ఏమైనా సమాచారం లందిచగలమా? అనేటు వంటి విషయాలు ఎవ్వరికీ అవసరంలేదు. ఇలాంటి సంప్రదాయాలు మరికొని సంవత్సరాలు కొనసాగితే ప్రాచీన నాగరికత గురించిగాని, చారిత్రక ప్రదేశాలను గురించిగాని భవిష్యత్ తరాలలో ప్రజానీకం మరియు విద్యార్థులు ఏదైనా ఒక ప్రచార మాధ్యమాల వారు తెలియజేయటం ద్వారా తెలుసుకొనుట తప్ప స్వయంగా తెలుకునే సంస్కృతికి దూరం అవుతారు.

కావున ప్రభుత్వం వారు ఉపాధ్యాయుల శిక్షణలో భాగంగా ఇలాంటి అంశములను పొందుపరిచి, వారికి చారిత్రక, సాంస్కృతికి చిహ్నాల గురించి అవగాహన కార్యక్రమాలను చేపట్టి ప్రోత్సహించుట వల్లన కొంతవరకు మార్పు రాగలదు. ఇంకా ఈ చారిత్రక, సాంస్కృతిక చిహ్నాల గురించి విపులమైన వివరణను తయారు చేయడం, ఛాయాచిత్రాలను తీసి భద్రపరచడం, చరిత్ర చదువుకొనే విద్యార్థులు,మరియు విశ్వవిద్యాలయలలో చరిత్ర పరిశోధన విద్యార్థులకు ఒక ప్రాజెక్ట్ లాగా స్వీకరించే అవకాశాలను ఏర్పాటు చేయాలి....

## ఆధార గ్రంథ సూచి:

1.రెడ్డి సంచిక : ఆం.ప్ర. పూరావస్తు ప్రదర్శన శాలల శాఖ ముద్రణ

సంపాదకులు... శ్రీ వద్దాది అప్పారావుగారు.

2.విఠ్ఠల కీర్తనలు అన్నమయ్యావా : రచన ... **శ్రీ మోదుగుల రవికృష్ణ గారు**

ఎం.ఎ., ఎం.ఎడ్., ఎం.ఫిల్., (పిహెచ్.డి.)

తెలుగు ఉపన్యాసకులు. ఆర్.వి.ఆర్. విద్యాకళాశాల గుంటూరు